ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
శనివారం | 06 డిసెంబరు, 2025 | పేజీలు : 06

## స్వతంత్ర అభ్యర్థిగా సిపిఐ మండల కార్యదర్శి జీడి ఎల్లయ్య



**ప్రజాపక్షం/దేవరుప్పుల:** మండలంలోని కడవెండి గ్రామానికి చెందిన సీపీఐ మండల కార్యదర్శి జీడి ఎల్లయ్య స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థిగా మిత్రపక్షాల మద్దతుతో పెది కృష్ణమూర్తిగౌడ్ ఆధ్వర్యంలో జీడి ఎల్లయ్య సీతారాంపురం గ్రామ పంచాయితి కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు.

### ప్రశాంతంగా ముగిసిన

# నామినేషన్ల ప్రక్రియ



**ప్రజాపక్షం/కొల్చారం:** స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా మూడవ రోజు జోరుగా నామినేషన్ల పర్వం కొనసాగింది. మండల వ్యాప్తంగా రెండో రోజు వరకు 56 సర్పంచ్ స్థానాలకు 181 వార్డు మెంబర్ స్థానాలకు నామినేషన్లు దాఖలు అయ్యాయి. మూడవ రోజు శుక్రవారం మండల వ్యాప్తంగా జోరుగా ర్యాలీలుగా వచ్చి నామినేషన్లు దాఖలు చేశారు. భారతీయ రాష్ట్ర సమితి, కాంగ్రెస్, భారతీయ జనతా పార్టీ బలపరిచిన అభ్యర్థులు భారీగా జనసమీకరణతో వచ్చి సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్లు దాఖలు చేశారు.

### మహిళా,శిశు అభ్యున్నతికి కేంద్ర పథకాల అమలు

# అత్యంత కీలకం : ఎంపి డా.కడియం కావ్య



**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** మహిళల సాధికారత, బాలల సంక్షేమం, పోషణ, మహిళల రక్షణ సేవల అమలు రాష్ట్ర పురోగతికి కీలకమని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. ఈ అంశాలపై లోక్‌సభలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అడిగిన ప్రశ్నకు కేంద్ర మహిళా, శిశు అభివృద్ధి శాఖ సహాయ మంత్రి సావిత్రి ఠాకూర్ సమాధానం ఇచ్చారు.బేటీ బచావో బేటీ పడావో (బీబీబీపీ), మహిళా శక్తి కేంద్రం, అంగన్‌వాడీ–పోషణ 2.0, వన్ స్టాప్ సెంటర్లు, 181 హెల్ప్‌లైన్ వంటి కార్యక్రమాల అమలును శాఖ నిశితంగా పర్యవేక్షిస్తున్నట్లు మంత్రి తెలిపారు. బీబీబీపీ పథకం వల్ల బాలికల విద్య, రక్షణ, నైపుణ్యాభివృద్ధిలో గణనీయ పురోగతి కనిపిస్తోందని చెప్పారు. తెలంగాణలోని అన్ని జిల్లాల్లో ఈ పథకం అమలులో ఉందని పేర్కొన్నారు. 2022లో నిలిపివేసిన మహిళా శక్తి పథకానికి బదులుగా 'మిషన్ శక్తి' అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఇందులో మహిళల భద్రత, రక్షణ, సాధికారతపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు చెప్పారు. వరంగల్ జిల్లా మహిళా అభివృద్ధి కేంద్రం అవగాహన కార్యక్రమాలు, పథకాల ప్రచారంలో కీలక పాత్ర పోషిస్తోందని వివరించారు.అంగన్‌వాడీ–పోషణ 2.0 ద్వారా పిల్లల పోషణ, ప్రీస్కూల్ విద్య, మౌలిక సదుపాయాల పురోభివృద్ధి జరుగుతుందని తెలిపారు. తెలంగాణలో 35,769 అంగన్‌వాడీ సెంటర్లు శిశువుల ఎదుగుదల పర్యవేక్షణ పరికరాలతో సిద్ధంగా ఉండడం వల్ల పోషకాహార లోపాలను సకాలంలో గుర్తించి చర్యలు తీసుకోవడం సాధ్యమవుతోందని చెప్పారు. మీల్స్, హోమ్ రేషన్ ద్వారా గర్భిణీలు, బాలింతలు, చిన్నపిల్లలు, వయోజన బాలికలకు జీవచక్ర విధానంలో పోషకాహారం అందుతున్నట్లు వివరించారు.మహిళలపై హింస నివారణలో వన్ స్టాప్ సెంటర్ల (ఓఎస్ సీ) పాత్ర ముఖ్యమని మంత్రి తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 36 ఓఎస్ సీ లు 2015 నుంచి 77,858 మహిళలకు వైద్య, చట్టపర, మానసిక సహాయం వంటి సేవలు అందించాయని చెప్పారు. 181 మహిళా హెల్ప్‌లైన్ ఈ ఆర్ఎస్ఎస్–112తో అనుసంధానమై 76,444 కేసుల్లో స్పందించినట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ, ఈ పథకాలు వరంగల్ సహా గ్రామీణ ప్రాంతాల్లో మరింత వేగంగా అమలు కావాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో పోషకాహార లోపం తగ్గడం, లింగ వివక్ష తగ్గించే దిశగా ఇవి మరింత ప్రభావవంతంగా పనిచేయాలని ఎంపీ డాక్టర్ కడియం కావ్య స్పష్టం చేశారు.

### ప్రజాపక్షం విలేకరికి

# నగదు పురస్కారం



**ప్రజాపక్షం / హుస్నాబాద్:** అనుక్షణం ప్రజల పక్షాన నిలుస్తు పేద ప్రజల సమస్యలను ప్రభుత్వానికి తెలియజేస్తు నిజాయితీగా పని చేస్తు న్న ప్రజాపక్షం విలేకరి కి శుక్రవారం హైద్రాబాద్‌లో నగదు పురస్కారం ఇస్తు ఘనంగా సన్మానించారు. సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండల కేంద్రానికి చెందిన నారుదాసు ఈశ్వర్ గ్రామీణ ప్రాంతాల నుండి అనేక కథనాలను పత్రికకు పంపిస్తు అటు ప్రజలను ఇటు యాజమాణ్యంకు సహకరిస్తు సంచలన కథనాలను అందిన ఈశ్వర్‌కు ప్రజాపక్షం దినపత్రిక 7వ వార్సికోత్సం సందర్బంగా ఉత్తమ విలేకరిగా గుర్తించి ప్రజాపక్షం ఫౌండర్ ఎడిటర్ తెలంగాణ మీడియా చైర్మన్ శ్రీనివాసరెడ్డి, ప్రతిక చైర్మన్ పల్లా వెంకటరెడ్డి చేతుల మీదుగా నగదు పురస్కారం అందచేశారు. ఈ సందర్బంగా సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రజాపక్షం విలేకరులు హర్షం వ్యక్తం చేశారు.



### రాయపర్తి మండల బిఆర్ఎస్ పార్టీకి

# ఎదురుదెబ్బ

### కొలనపల్లి పిఏసిఎస్ చైర్మన్ జక్కుల వెంకట్‌రెడ్డి కాంగ్రెస్‌లో చేరిక

ప్రజాపక్షం/రాయపర్తి



రాయపర్తి మండల రాజకీయాల్లో సంచలనాత్మక పరిణామం చోటు చేసుకుంది. కొలనపల్లి పిఏసిఎస్ చైర్మన్ జక్కుల వెంకట్‌రెడ్డి బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తూ అధికార కాంగ్రెస్ పార్టీలో చేరారు. టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి సమక్షంలో వెంకట్‌రెడ్డికి ఘన స్వాగతం పలుకుతూ కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వెంకట్‌రెడ్డి చేరికతో పాటు గ్రామంలోని మరికొందరు ప్రముఖ నాయకులు కూడా బిఆర్ఎస్ పార్టీకే భారీ దెబ్బ తీవారు. వారిలో గ్రామ మాజీ ఉప సర్పంచ్ కొమ్ము రాజు, గ్రామ బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మహేష్, గ్రామ పెద్దలు కొమ్ము కుమారస్వామి, యూత్ ప్రధాన కార్యదర్శి హరీష్, వంటి నాయకులు కూడా బిఆర్ఎస్‌కు గుడ్‌బై చెబుతు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ చేరికలతో రాయపర్తి మండల కాంగ్రెస్ శక్తివంతమవడంతో పాటు స్థానిక రాజకీయ సమీకరణాలపై ప్రభావం పడనుంది. గ్రామాభివృద్ధి, ప్రజాసేవ లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నామని, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు కృషి చేస్తామని కొత్తగా చేరిన నాయకులు తెలిపారు. ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలు మార్పును ఇష్టపడుతున్నారని, గ్రామ స్థాయి నుండే కాంగ్రెస్ పార్టీకే ప్రజాభిమానిత్వం పెరుగుతుందని, నైతిక విలువలు, అభివృద్ధి లక్ష్యంగా పనిచేసే నాయకులు మా పార్టీలోకి రావడం ఆనందదాయకమని పేర్కొన్నారు. రాబోయే స్థానిక ఎన్నికలలో ఈ చేరికలు కాంగ్రెస్‌కు బలాన్ని చేకూర్చనున్నాయి. సీనియర్ నాయకులు కుందురు రాంబాబు, గ్రామ పార్టీ అధ్యక్షులు రాజు, తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలు చట్ట విరుద్ధం

### జిల్లా సంక్షేమాధికారి బి. రాజమణి
### బాలల సంక్షేమ సమితి చైర్‌పర్సన్ వసుధ




**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:**బాల్య వివాహాలు చట్ట విరుద్ధమని, బాల్య వివాహ నిర్మూలనలో పురోహితుల పాత్ర కీలకమని జిల్లా సంక్షేమాధికారి బి రాజమణి అన్నారు. శుక్రవారం వరంగల్‌లోని గోవింరాజుల ఆలయంలో బాల్య వివాహాల నిర్మూలన కోసం షేర్ స్వచ్ఛంద సంస్థ, జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సమన్వయంతో అవగాహన కార్యక్రమంలో షేర్ స్వచ్ఛంద సంస్థ కోఆర్డినేటర్ శిరీష అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా అధికారి రాజమణి పద్దెనిమిది సంవత్సరాలలోపు ఉన్న అమ్మాయికి, ఇరవై ఒకటి సంవత్సరాలలోపు వారికి పెళ్ళి చేస్తే ఇరువురు కుటుంబాల వారికి బాల్య వివాహ నిరోధక చట్టం 2006 ప్రకారం చట్టపరమైన చర్యలుంటాయని అన్నారు. ఆడపిల్లలకు మూడు ముళ్ళతో భవిష్యత్తు నాశనం చేయవద్దని, చదువు, క్రీడలు, సాంస్కృతిక రంగాలలో వారు రాణించుటకు కృషి చేయాలని అన్నారు. 27 డివిజన్ కార్పొరేటర్ చింతాకుల అనిల్ కుమార్ మాట్లాడుతూ బాల్య వివాహాల నిర్మూలన కోసం అర్చక సమాఖ్యతో పాటు పురోహితులు అనేక విధాలుగా అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారు. దానికి అవసరమైన సహకారం అందిస్తామన్నారు. జిల్లా బాలల సంక్షేమ సమితి చైర్‌పర్సన్ వసుధ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలోని పురోహితులు సైతం సహకరిస్తున్నారని అన్నారు. అయితే వయస్సు ధృవీకరణకు చాలా మంది ఆధార్ కార్డు తీసుకువస్తే నిరాకరించి, పుట్టినతేదీ సర్టిఫికేట్ మాత్రం సంబంధిత జనన మరణ అధికారి, లేదా సంబంధిత పాఠశాల హెడ్ మాస్టర్ ఇచ్చిన వాటిని మాత్రమే పరిగణలోకి తీసుకొని వివాహాలు చేయాలని, ఆ దిశలో కృషి చేయుటకు దేవాదాయశాఖ దృష్టికి తీసుకెళ్తారని అన్నారు. వరంగల్, హన్మకొండ షేర్ స్వచ్ఛంద సంస్థ కోఆర్డినేటర్ శిరీష మాట్లాడుతూ బాల్య వివాహ నిర్మూలన కోసం వరంగల్ జిల్లాలోని అన్ని మండలాల్లో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని పురోహితులు, పాస్టర్లు, ఖాజిలు మత పెద్దలతో కలిసి బాల్య వివాహాల నిర్మూలన కోసం కృషి చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో గోవిందరాజుల గుడి చైర్మన్ మరిపెల్లి సంజీవరావు, శ్రీనివాస్ వరంగల్ తెలంగాణ రాష్ట్ర అర్చక ఉద్యోగులు, షేర్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు కల్పన, ప్రశాంతి, గాయత్రి, ప్రభాకర్, పలు దేవాలయాల ప్రధాన అర్చకులు పురోహితులు, తదితరులు పాల్గొన్నారు.

## బాణాపురంలో ఇందిరమ్మ కాలనీలో రోడ్డు వేయాలి

### సిపిఎం పట్టణ కార్యదర్శి జోగు ప్రకాశ్



**ప్రజాపక్షం/జనగామ:** బాణాపురంలో 5వ వార్డు ఇందిరమ్మ కాలనీలో రోడ్డు వేయాలని సీపీఎం పట్టణ కార్యదర్శి జోగు ప్రకాశ్ అన్నారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని సూపరిండెంట్‌కు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని 5వ వార్డులో ఇందిరమ్మ కాలనీ రోడ్డు జనగామ బ్రిడ్జి నుండి ఎల్లంలకు పోయే రోడ్డు గుంతలు గుంతలుగా మారి అనేక ప్రమాదాలకు కారణం అవుతుందని, వెంటనే అదనపు కలెక్టర్ రోడ్డును సందర్శించి సాంక్షన్ చేయాలన్నారు. లేదంటే ప్రజలను ఐక్యం చేసి ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటి సభ్యులు గోపి, నాయకులు వెంకట మల్లయ్య, లలిత, మహేందర్, నాగరాజు, ప్రభుదాస్, పద్మ, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల నామినేషన్‌ల ముగింపు

### ఇంకా బుజ్జగింపులు, విరమింపులతో రంగు మారనున్న రాజకీయాలు

**ప్రజాపక్షం/నెక్కొండ:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలో మూడవ విడత స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ ప్రక్రియ శుక్రవారంతో ముగియనుంది. ఈ నెల 3 నుండి ప్రారంభమైన సర్పంచ్, వార్డు సభ్యుల నామినేషన్ల స్వీకరణ శుక్రవారంతో పూర్తవుతుండగా, మండల వ్యాప్తంగా రాజకీయ కదలికలు వేగం పుంజుకున్నాయి. నామినేషన్ చివరి దశకు చేరడంతో పలు గ్రామాల్లో బుజ్జగింపులు, విరమింపులు రాజకీయాలు ఉదృతమయ్యాయి. అన్నదమ్ము, బంధువులు, ఒకే వర్గానికి చెందిన నాయకుల మధ్య పోటీ తలెత్తకుండా పార్టీ నాయకత్వం ప్రత్యేకంగా జోక్యం చేసుకుంటుంది. ఏకగ్రీవాలకు అవకాశం ఉన్న గ్రామాలలో చర్చలు కొనసాగుతుండగా, పోటీ తప్పనిసరి అయిన చోట అభ్యర్థుల దూకుడు మరింత పెరిగింది. ఒకవైపు పార్టీలు బలమైన అభ్యర్థులను నిలబెట్టడానికి ప్రయత్నిస్తుంటే, మరోవైపు గ్రామ స్థాయి రాజకీయ సమీకరణాలు రోజుకో మలుపు తిరుగుతున్నాయి. దీనిని బట్టి ఎన్నికల పోరు బరి రంగు ఎలా మారుతుందో చర్చనీయాంశంగా మారింది.

## నేడు మొదటి విడత ఎన్నికల సిబ్బందికి శిక్షణ

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**ప్రజాపక్షం/భూపాలపల్లి** :గ్రామ పంచాయతీల మొదటి విడత ఎన్నికల నిర్వహణలో భాగంగా విధులు కేటాయించిన సిబ్బందికి నేడు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ఈ శిక్షణా కార్యక్రమాలకు తప్పనిసరిగా హాజరు కావాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ సూచించారు. శిక్షణా తరగతులకు హాజరు విషయంలో ఎటువంటి మినహాయింపు ఉండదని, గైర్హాజరైన పక్షంలో ఎన్నికల నిబంధనలు, నియమావళి ప్రకారం తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో శిక్షణ చాలా కీలకమని ఆయన సూచించారు.

## దృఢ సంకల్పానికి ప్రతీక దివ్యాంగులు

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**ప్రజాపక్షం/జనగామ:** శారీరకంగా వికలాంగులైనా, మానసికంగా సామర్థ్యపరంగా సకలాంగులతో సమానమే అని దివ్యాంగులను ఉద్దేంచి కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ సందర్భంగా స్థానిక జూబ్లీ ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి కలెక్టర్ హాజరై మాట్లాడుతూ జిల్లాలో ఉన్న దివ్యాంగుల సంక్షేమం కోసం ప్రత్యేక దృష్టి పెడుతున్నామన్నారు. జిల్లా యంత్రాంగం మొత్తం వారికి అన్ని విధాలుగా తోడుగా ఉంపందన్నారు. మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడలలో గెలుపొందిన వారికి బహుమతి ప్రోత్సాహం, సర్టిపికెట్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి డీడబ్ల్యూవో కోదండరాములు, దివ్యాంగుల జిల్లా కమిటి సభ్యులు చందు, ప్రభాకర్, సమ్మయ్య, సుమతి, కిషన్, కుమార్, సత్యనారాయణ, రమేష్, మున్నావర్, సత్యవతి, తదితరులు పాల్గొన్నారు.

## యాదవరెడ్డికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే కడియం



**ప్రజాపక్షం/జనగామ:** జిల్లా కేంద్రానికి చెందిన సీనియర్ రాజకీయ నాయకులు చెంచారపు యాదవరెడ్డి మృతిచెందగా ఆయన పార్థీవ దేహానికి మాజీ ఉపముఖ్యమంత్రి, స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. యాదవరెడ్డి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. కడియం వెంట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, నాయకులు, కార్యకర్తలున్నారు.

## రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**ప్రజాపక్షం/భూపాలపల్లి :** రాష్ట్రంలో రైతు సంక్షేమమే సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ ధ్యేయమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని పుల్లూరురామయ్యపల్లిలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ, రైతులు శ్రమించి పండించిన ప్రతి ధాన్యపు గింజను ప్రజా ప్రభుత్వం పూర్తిగా కొనుగోలు చేస్తుందన్నారు. రైతులు నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి, ప్రభుత్వం నిర్ణయించిన గిట్టుబాటు ధరలు పొందాలని రైతులను ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## అదనపు 5ఎంవిఏ పవర్ ట్రాన్స్ ఫార్మర్‌ను ప్రారంభించిన కలెక్టర్



**ప్రజాపక్షం/జనగామ:** జనగామ పట్టణంలోని 2 సెక్షన్ పరిధిలో గల కలెక్టరేట్ సబ్‌స్టేషన్‌లో నూతనంగా ఏర్పాటుచేసిన అదనపు 5 ఎంవీఏ పవర్ ట్రాన్స్‌ఫార్మర్‌ని శుక్రవారం కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ప్రారంభించారు. సుమారు రూ.80లక్షల వ్యయంతో లోడ్ షేరింగ్ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందించడం కోసం అదనపు ట్రాన్స్‌ఫార్మర్‌ను కలెక్టర్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ ఇంజనీర్ సంపత్‌రెడ్డి, ఆపరేషన్ డీఈ లక్ష్మి నారాయణరెడ్డి, టెక్నికల్ డీఈ గణేష్, అధికారులు వేణుగోపాల్, శ్రీధర్, సౌమ్య, చంద్రమోహన్, తదితరులు పాల్గొన్నారు.

## మీ ఇంటి ఆడబిడ్డని.. ఒక్క అవకాశం ఇవ్వండి

### కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి భూక్య సుమలత



**ప్రజాపక్షం/గోవిందరావుపేట:** మండలం లోని పస్రా గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి భూక్య సుమలత గారిని పుట్ బాల్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని రెండు సార్లు పసర గ్రామ పంచాయతీ సర్పంచ్ పదవి కోసం పోటి పడి ఓడిపోయిన ప్రజా సేవ చేయాలనే తపన వీడని వ్యక్తి అని పసర గ్రామంలో ఎన్నో రాజకీయ పార్టీలు ఉన్న ఎన్నికలు వచ్చినపుడు మాత్రమే సమస్యల గురించి మాట్లాడే వ్యక్తులు ఉన్నచోట రెండు సార్లు ఓడిపోయిన అనే భాద లేకుండా కోతుల బెడదను ప్రజలకు తప్పించాలని చూసిన వ్యక్తి సుమలత అని ఇవ్వాళ ప్రతి ఒక్కరు చర్చించుకునే విషయం కోతుల సమస్య ఎందుకంటే ఎ అధికారం లేక పోయిన స్వంత డబ్బులతో కోతుల ను పట్టించిన వ్యక్తి అని అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే పసర అభివృద్ధికి బాటలు వేసినట్టే అని అన్నారు.

## రెచ్చగొట్టే పోస్టులు పెడితే కఠిన చర్యలు

ఎస్ఐ ముత్యం రాజేందర్



ప్రజాపక్షం/రాయపర్తి: గ్రామ పంచాయతీ 2వ సాధారణ ఎన్నికలు... 2025 నేపథ్యంలో రెచ్చ గొట్టేలా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని రాయపర్తి ఎస్ఐ ముత్యం రాజేందర్ హెచ్చరిం చారు. మండలంలోని 40 గ్రామ పంచాయ తీల పరిధిలోని ప్రజలు, రాజకీయ పార్టీల నేతలు, కార్యకర్తలు, యువత ఈ విషయాన్ని గమనించాలన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులు ఎంతటి వారైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు. మండలంలోని అన్ని గ్రామాల వాట్సాప్ గ్రూపులు, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, ట్విట్టర్, ఎక్స్‌లలో అభ్యంతరక రమైన పోస్టులు పెట్టవద్దని సూచించారు. రాజ కీయపరమైన వ్యాఖ్యలు చేసినా, కించపరి చేలా మాట్లాడినా, రాష్ట్ర ఎన్నికల సంఘం నియమావళిని ఉల్లంఘించినా చట్టపరమైన చర్యలు కఠినంగా ఉంటాయని అన్నారు. మండలంలోని అన్ని వర్గాల ప్రజలు ఈ విష యాన్ని గమనించి పోలీస్‌శాఖకు సహకరించా ల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

## పోనుగోడులో 8వ వార్డు నెంబర్ ఏకగ్రీవం

ప్రజాపక్షం/గూడూరు : మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలంలోని పోనుగోడు గ్రామంలో ఎనిమిది వార్డు సభ్యులు ఉండగా 8వ వార్డు అభ్యర్థి నామినేషన్ వేసిన ముదిరి పురుషోత్తం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరి గింది. విత్‌డ్రాల్ అనంతరం పురుషోత్తం నామినేషన్ ఒకటే మిగిలి ఉండడంతో ఆర్వో పురుషోత్తమును ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించడం జరిగింది. ఈ సందర్భంగా ముదిరి పురుషోత్తం మాట్లాడుతూ పోనుగోడు గ్రామ ప్రజలకు అన్నివిధాలుగా అభివృద్ధి కోసం పనిచేస్తానని వారు అన్నారు. నాకు ఏక గ్రీవంగా కావడంతో పోనుగోడు ప్రజలకు నేను రుణపడి ఉంటాను అని పురుషోత్తం తెలి పారు. ప్రభుత్వం అందించే ప్రతి సంక్షేమ పథకాలు గ్రామప్రజలకు అందేవిధంగా కృషి చేస్తానని ఆయన అన్నారు.

## గూడూరులో టిఎస్ యుటిఎఫ్ కార్యవర్గ సమావేశం

ప్రజాపక్షం/గూడూరు : మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రంలో టీఎస్ యుటిఎఫ్ మండల శాఖ కార్యవర్గ సమావేశం స్థానిక ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం జరిగింది.ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల అధ్యక్షుడు దెబ్బ గట్ల రమేష్ హాజరై మాట్లాడుతూ తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మానుకోట జిల్లా కమిటి విస్తృత స్థాయి సమావేశం ఈ నెల 7 వ తేదీన ఉదయం 10,30కు బాలాకల జూనియర్ కళా శాల మహబూబాబాద్‌లో జరుగుతుందని ఈ సమావేశానికి రాష్ట్ర టీఎస్ యుటిఎఫ్ అధ్య క్షుడు ముఖ్యఅతిథిగా హాజరువుతారని అదేవి ధంగా ఎస్ టిఎఫ్ఐ జాతీయ ప్రధాన కార్య దర్శి కామ్రేడ్ చావ రవి రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ సామ మల్లారెడ్డిలు హాజరవుతారని అన్నారు. ఈకార్యక్రమాన్ని టిఎస్‌ఎఫ్ జిల్లా మండల శాఖ కార్యకర్తలు సభ్యులు ఉపాధ్యా యులు పెద్ద ఎత్తున పాల్గొన్పి సమావేశాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

# జవహర్ నవోదయ విద్యాలయ ప్రవేశ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి

జిల్లా కేంద్రంలో మూడు పరీక్షా కేంద్రాల ఏర్పాటు

పరీక్ష రాయనున్న 515 మంది విద్యార్థులు

జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్.మహేందర్ జి



ప్రజాపక్షం/ములుగు : ములుగు జిల్లాలో నిర్వహించే జవహర్ నవోదయ విద్యాలయ ప్రవేశ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామని, జిల్లాలో మూడు పరీక్షా కేంద్రాలలో 515 మంది విద్యార్థులు పరీక్ష వ్రాయను న్నారని జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేం దర్ జి తెలిపారు. శుక్రవారం అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి తన ఛాంబర్‌లో జవహర్ నవో దయ విద్యాలయ అధికారులు, సంబంధిత అధికారు లతో పరీక్ష ఏర్పాట్లపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేం దర్ జి మాట్లాడుతూ మామునూరు జవహర్ నవోదయ విద్యాలయ వరంగల్ జిల్లాలో 2026...27 విద్యా సంవ త్సరంలో ఆరవ తరగతిలో ప్రవేశం కొరకు డిసెంబర్ 13న ప్రవేశ పరీక్ష నిర్వహించబడుతుందని అన్నారు. ములుగు జిల్లాలో ప్రవేశ పరీక్ష కోసం ఏటూరునాగారం లోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 162మంది విద్యా ర్థులు, ములుగు బండారుపల్లి ఆదర్శ పాఠశాలలో 192 మంది విద్యార్థులు, ములుగు జడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాలలో 161 మంది విద్యార్థులు, మొత్తం మూడు పరీక్ష కేంద్రాలలో 515 విద్యార్థులు పరీక్ష వ్రాయను న్నారని, ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకున్న విద్యా ర్థులు www.navodaya.gov.in వెబ్‌సైట్ నుండి హాల్ టికెట్ దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఆఫ్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న వారు విద్యాలయ హెల్ప్‌లైన్ నెంబర్ 9110782213కి ఫోన్ చేసి తమ వివరాలు తెలిపి హాల్ టికెట్‌ను పొందవచ్చని తెలిపారు. ప్రవేశ పరీక్ష ఉదయం 11.30 గంటల నుండి మధ్యాహ్నం 1.30 గంటల వరకు ఉంటుందని, విద్యార్థులు పరీక్ష కేంద్రానికి ఉదయం 10.30 గంటలకు హాజరు కావా లని ఆయన తెలిపారు. పరీక్ష కేంద్రం వద్ద పటిష్టమైన పోలీస్ భద్రత ఏర్పాటు చేయాలని, పరీక్ష కేంద్రాలలో విద్యార్థులకు త్రాగునీరు, ఎమర్జెన్సీ సర్వీస్ ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నవోదయ విద్యాలయ ప్రవేశ పరీక్ష ఇన్ చార్జి లక్ష్మారెడ్డి, కలెక్టరేట్ ఏఓ రాజ్ కుమార్, పర్యవేక్ష కులు సలీం, శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

# మహా ఘటాభిషేకం కరపత్రం ఆవిష్కరణ



ప్రజాపక్షం/ములుగు: ములుగు జిల్లా కేంద్రంలో మార్గశిర ఆర్ద్ర నక్షత్ర మహాఘటాభిషేక కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాన్ని ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ములుగు నాగేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో శుక్రవారం రోజున అధ్యక్షుడు గందె శ్రీను ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ నెల 7వ తేదీ ఆదివారం నాగేశ్వరస్వామి ఆలయంలో ఈ మహా ఘటాభిషేక కార్యక్రమం జరుగుతుందని తెలి పారు. జిల్లాలోని మహాశివుని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. దంపతులు ఇంటి వద్ద కళాశా లను అలంకరణ చేసుకొని పాల్గొనాలని కోరారు. ఉదయం 6 గంటలకు నాయకపు వాడ పెట్టెం రామన్న దుకాణం సమీపంలోని చేదబావి వద్ద కళాశాలలో నీరు నింపుకొని అత్యంత భక్తిశ్రద్ధలతో పరమశివుడి నామస్మ రణ చేస్తూ పురవీధులు గుండా శోభాయాత్రగా నగరే శ్వర స్వామి ఆలయానికి వెళ్ళి అభిషేకం చేయడం జరు గుతుందని వెల్లడించారు. భక్తులు ఎవరి పూజా సామా గ్రిని వారి సమకూర్చుకోవాలని కోరారు. మార్గశిర ఆర్ద్ర నక్షత్రంలో శివుడు ఆనంద తాండవంతో ఉంటాడని శివుడు చేసిన నృత్యం సృష్టి, స్థితి, లయ, ద్రోహం, అను గ్రహం అను ఐదు శక్తులకు ప్రత్యేకంగా ఉంటుందని తెలిపారు. ఈ శివాభిషేక కార్యక్రమానికి హిందూ సాంప్రదాయ దుస్తులతో శివభక్తులు హాజరై విజయ వంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు సిరికొండ బలరాం, ప్రధాన కార్యదర్శి గాదం కుమార్, కోశాధికారి గంగిశెట్టి శ్రీనివాస్, సలహా దారులు గొల్లపల్లి రాజేందర్, ఉపాధ్యక్షులు ఎల్లావుల అశోక్, వాంకుడోత్ జ్యోతి, తుమ్మ అమర్నాథ్, కార్యద ర్శులు కొమరవెల్లి సతీష్, వలపదాసు మమత, కార్యవర్గ సభ్యులు అడ్డగూరి మహేందర్, సూర కిషన్, పులి ప్రకాష్, గంధం మహేందర్, తడుక సుధాకర్, ఆడెపు రాజు, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలి

ప్రచారం నిర్వహిస్తున్న బిఆర్ఎస్ నాయకులు

ప్రజాపక్షం/గోవిందరావుపేట: మండల కేంద్రంలోని శుక్రవారం రోజున స్థానిక ఎన్నికల్లో భాగంగా భారత రాష్ట్ర సమితి పార్టీ బలప రిచిన సర్పంచ్ వార్డు సభ్యుల అభ్యర్థులకు మద్దతుగా మండల కేంద్రంలో ప్రచారంలో భాగంగా వివిధ వార్డులో ప్రచార కార్యక్ర మంలో పాల్గొన్న మాజీ రెడ్‌కో చైర్మన్ వై.సతీష్ రెడ్డి గోవిందరావు పేట గ్రామ సర్పంచ్‌గా బిఆర్ఎస్ పార్టీ బలపర్చిన పోరిక కిరణ్ కుమార్‌కి మద్దతుగా ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరుతూ వార్డు సభ్యులను గెలిపించాలని ఓటర్ల మద్దతు కూడగ ట్టుతు ప్రచారం నిర్వహించారు పోరిక కిరణ్ కుమార్ గెలుపు గ్రామం అభివృద్ధి వైపు మలుపు కిరణ్ కుమార్ గెలుపు గ్రామం అభివృద్ధి మలుపు కిరణ్ కుమార్ ఉంగరం గుర్తుకు ఓటు వేయడం ద్వారానే గ్రామంలో అన్ని సమస్యలకు పరిష్కారం లభిస్తుందని మాజీ రేడ్‌కో చైర్మన్ వై సతీష్ రెడ్డి అన్నారు ఈ ప్రచార కార్యక్ర మంలో మాజీ ఎంపిటిసి ఆలూరి శ్రీనివాసరావు, మాజీ ఉప సర్పంచ్ హన్మంతరావు, మండల పార్టీ అధ్యక్షుడు రమేష్, సీనియర్ నాయకులు మాచినేని సాంబశివరావు ఇంద్రారెడ్డి లింగారెడ్డి సీని యర్ నాయకులు, కార్యకర్తలు, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.



## అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేస్తా

ప్రజాపక్షం/ములుగు : ఒక్క అవకాశం ఇచ్చి గ్రామ సర్పంచ్‌గా గెలిపించండని గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పోశాల సునీత వీరమల్లు వెంకటపూర్ మండల కేంద్రంలో ప్రచారం ముమ్మరం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు గ్రామాల అభివృద్ధి కొరకు అనేక సంక్షేమ పథకాలు చేపట్టిందని, ఇప్పుడు మరల టిఆర్ఎస్ పార్టీ నుండి సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని, గ్రామ సర్పంచ్‌గా గెలిపిస్తే గ్రామాన్ని అభి వృద్ధి చేస్తానని పోశా లలిత వీరమల్లు అన్నారు.



## నెక్కొండ మేజర్ గ్రామ పంచాయతీలో సంచలనం

సర్పంచ్‌గా చల్లా శ్రీపాల్‌రెడ్డి నామినేషన్‌తో రాజకీయాల్లో ఆలోచనలు

ప్రజాపక్షం/నెక్కొండ : నెక్కొండ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ పదవికి చల్లా శ్రీపాల్‌రెడ్డి నామినేషన్ దాఖలు చేయడంతో స్థానిక రాజకీయ వర్గాల్లో ఒక్కసారిగా చలనం నెలకొంది. బలమైన సామాజిక వర్గాధారం, యువజన నాయకుడు, యువకులలో, ప్రజల్లో మంచి ఫాలోయింగ్ ఉన్న మంచి గుర్తింపు ఆయనకు ఉండ డంతో అన్ని రాజకీయ పక్షాలు అప్రమత్తమయ్యాయి. శ్రీపాల్‌రెడ్డి పోటీ రంగంలోకి దిగుతారన్న విషయం స్పష్టమయ్యాక గ్రామంలో రాజకీయ సమీకరణాలు మారిపోతున్నాయి. అభ్యర్థుల ఎంపిక లోనూ, వ్యూహ రచనలోనూ పలు పార్టీలు తిరిగి లెక్కలు వేసుకుం టున్నాయి. గ్రామ స్థాయిలో జరిగిన తొలి చర్చల ప్రకారం ఈసారి సర్పంచ్ స్థానానికి పోటీ ఉత్కంఠభరితంగా మారే అవకాశం కనిపి స్తోంది.

## సర్పంచ్ బరిలో విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు దబ్బగాట్ల శ్రీకాంత్



ప్రజాపక్షం/కన్నాయిగూడెం: కన్నాయి గూడెం మండలం కంతనపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా ములుగు జిల్లా విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు దబ్బగాట్ల శ్రీకాంత్ ఇండిపెండెంట్ అభ్య ర్థిగా నామినేషన్ వెయ్యడం జరిగింది. శ్రీకాంత్ జూనియర్ కళాశాల విద్యార్థి దశ నుండి ఆదివాసి విద్యార్థి సంఘంలో చురు కుగా పనిచేస్తూ ఏటూరునాగారం జిల్లా కావాలని లంబాడీలు, ఎస్ టిలు కాదని వరంగల్ కలెక్టర్ కార్యాలయంకు పాదయాత్రలు చేశారు. అలాగే తన స్వంత గ్రామంలో ప్రాజెక్టు కట్టడం వలన తీవ్ర మైన నష్టం జరుగుతుందని తెలుసుకొని ప్రాజెక్టుని వ్యతిరేకిస్తూ అనేక పోరాటాలు చేసిన సంఘటనలు ఉన్నాయని, ముఖ్యంగా ఐటిడిఏలో ఆదివాసులకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నిస్తూ నిరంతరం పోరాటాలు ధర్నాలు, ర్యాలీలు చేసాడు. 2012 నుండి ఉమ్మడి సంఘంలో క్రియాశీలక పాత్ర పోషిస్తూ అంచెలంచెలుగా ఎదుగుతూ జిల్లా ప్రెసిడెంట్‌గా బాధ్యతలు కొనసాగిస్తున్నాడు. సంఘంలో నిస్వార్థంగా పనిచేసే నాయకుడు జల్ జంగిల్ జమీన్ కోసం నిరంతరం పోరాటాలు చేస్తూనే ఉన్నాడు. ఉన్నతమైన విద్యను అభ్యసించి జాతి కోసం పాటుపడే యువకుడు కంతనపల్లి గ్రామ ప్రజలు ఒక్కసారి అవకాశం ఇస్తే గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని ఓటు వేసి గెలిపించాలని కోరారు.

## ఆశీర్వదించండి.. అభివృద్ధి చేస్తా

సర్పంచ్ అభ్యర్థి కోలేపాక వజ్ర బిక్షపతి

ప్రజాపక్షం/రేగొండ : రేగొండ మండల కేంద్రం ప్రజలు ఆశీర్వ దించి గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి చేస్తాను అని బిఆర్ఎస్ పార్టీ బలపర్చిన అభ్యర్థిగా బరిలో ఉన్న కోలేపాక వజ్రబిక్షపతి అన్నారు. శుక్రవారం మండల కేంద్రం లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామ అభివృద్దే లక్ష్యం గా చేసు కొని ప్రజలకు అందుబాటులో ఉంటానని అన్నారు. ఇదివరకు బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు గా ఉండి ప్రజలకు నా వంతు సహాయ సహకారాలు అందించనని ఇకముందు కూడ ప్రజల్లో మమేకమై ఉండి సేవ చేసుకుంటానని రేగొండ గ్రామ ప్రజలను ఓటు వేసి గెలి పించండి అని కోరారు.



# కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించి అభివృద్ధికి సహకరించాలి

### పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి



**ప్రజాపక్షం/పరకాల :** కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించి, వెంకటేశ్వర్ల పల్లి గ్రామ అభివృద్ధికి సహకరించాలి అని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు.శుక్రవారం హనుమకొండ జిల్లా నడికుడ మండలంలోని వెంకటేశ్వర్ల పల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి ఎరుకల అంజిరెడ్డి, వార్డ్ మెంబర్ల గెలుపు కోసం పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. అనంతరం గ్రామ కూడలిలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ వెంకటేశ్వర్ల పల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి ఎరుకల అంజి రెడ్డి ఉంగరం గుర్తు, వార్డు మెంబర్లను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రజలే మా పాలకులని, ప్రజల మేరకే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముందుకెళ్తుందని, గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలకులు అభివృద్ధి ముసుగులో దోచుకున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగడమే తమ ప్రభుత్వా లక్ష్యం అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలన్నారు.

గెలిచి వచ్చిన వారి గ్రామాల అభివృద్ధికి అధిక నిధులు ఇచ్చే బాధ్యత తనదనీ అన్నారు.సోనియా గాంధీ, రాహుల్ గాంధీ , మల్లిఖార్జున ఖర్గే నాయకత్వంలో సీఎం రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న పథకాలు, మహిళలకు ఉచిత బస్సు, 500లకే గ్యాస్, సన్న బియ్యం, ఇందిరమ్మ ఇళ్లు, రెండు లక్షల రుణ మాఫీ, వరికి రూ.500 బోనస్, రేషన్ కార్డులు, 200 యూనిట్ల ఉచిత కరెంట్ వంటి పథకాలు చెప్పి ప్రజలను ఓట్లు అడగాలన్నారు. పార్టీలకు అధికంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నామని, గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలకులు ధనిక రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారన్నారు.



## పెంచికలపేట సర్పంచ్ అభ్యర్థిగా జయమని

**ప్రజాపక్షం/ఆత్మకూరు :** ఆత్మకూరు మండలంలోని పెంచికలపేట కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా మందపల్లి జయమని శుక్రవారం రోజున నామినేషన్ దాఖలు చేశారు.. కాంగ్రెస్ కార్యకర్తలతో కోలాహలంగా వచ్చి నామినేషన్ వేయడం జరిగినది. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి జయమని మాట్లాడుతూ గ్రామ అభివృద్ధియే ప్రధానంగా తీసుకొని కృషి చేస్తానని, ప్రజా సమస్యలను తమ సమస్యలుగా భావించి వారికి వచ్చినటువంటి ఆపదలలో తోడుగా ఉంటానని, పారదర్శక పాలన అందిస్తానని, రాజకీయాల కతీతంగా అందర్నీ సమానంగా చూసుకుంటానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు గ్రామ ప్రజలు భారీగా పాల్గొన్నారు.

## ఎన్నికల నిర్వహణలో సూక్ష్మ పరిశీలకుల పాత్ర ఎంతో కీలకం

### గ్రామపంచాయతీ ఎన్నికల జిల్లా పరిశీలకులు శివకుమార్ నాయుడు

**ప్రజాపక్షం/హనుమకొండ :** ఎన్నికల నిర్వహణలో సూక్ష్మ పరిశీలకుల పాత్ర ఎంతో కీలకమని గ్రామపంచాయతీ ఎన్నికల జిల్లా పరిశీలకులు శివ కుమార్ నాయుడు అన్నారు. పంచాయతీ ఎలక్షన్స్‌లో భాగంగా శుక్రవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సూక్ష్మ పరిశీలకుల శిక్షణ కార్యక్రమం నిర్వహించడమైనది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి హనంకొండ జిల్లా సాధారణ పరిశీలకులు సీనియర్ ఐఏఎస్ అధికారి శివకుమార్ నాయుడు మాట్లాడుతూ సాధారణ పరిశీలకులు ఎలక్షన్ కమిషన్కు కన్నుల వంటి వారు అని, వీరి ద్వారానే ఎలక్షన్ కమిషన్ ఎన్నికల ప్రక్రియను చూస్తుందని తెలిపారు. సాధారణ పరిశీలకులు సూక్ష్మ పరిశీలకుల ద్వారానే ఎన్నికల ప్రక్రియను పరిశీలిస్తారని తెలిపారు. అందువల్ల సూక్ష్మ పరిశీలకులు ఎన్నికల రోజు తగు జాగ్రత్తలతో ఉండి, ఎన్నికల ప్రక్రియలో జరిగే ప్రతి అంశం నిబంధనల ప్రకారం జరుగేలా పరిశీలించాలని, వాటికి సంబంధించిన రిపోర్టులను తయారు చేయాలని, అదేవిధంగా ఓట్ల లెక్కింపు కార్యక్రమం, ఉపసర్పంచ్ ఎన్నిక మొదలగునవి ఎలక్షన్ కమిషన్ నిబంధన ప్రకారం జరిగేలా పరిశీలించాలని, వాటికి తగు నివేదికలను సాధారణ పరిశీలకులకు అందించాలని, ఒకవేళ ఎక్కడైనా ఎన్నికల ప్రక్రియలో నిబంధనలను పాటించకపోవడం లేదా ఏవైనా అవాంతరాలు ఏర్పడినట్లయితే అట్టి విషయాన్ని వెంటనే సాధారణ పరిశీలకుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. హనుమకొండ జిల్లాలో మొత్తం 58 పోలింగ్ కేంద్రాలను సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలుగా గుర్తించి, 70 మంది సూక్ష్మ పరిశీలకులను నియమించడమైనదని తెలిపారు. వీరు మూడు దశలలో జరిగే గ్రామ పంచాయతీ ఎన్నికలలో తమ తమ విధులను నిర్వర్తించి సరిగా రిపోర్టును అందజేయాలని తెలిపారు.ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎన్నికల అధికారి, జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ రమాకాంత్, జిల్లా పరిషత్ సీఈవో రవి, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ మహేందర్, మాస్టర్ ట్రైనర్స్ సుధాకర్ రెడ్డి ,రవి, శ్రీనివాస్ స్వామి, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య ఐపిఎల్ పాఠశాల విద్యార్థులకు
# నాసా ప్రాజెక్ట్ పరిశోధన కిట్టు పంపిణీ

### ప్రిన్సిపాల్ సురేష్ కుమార్ వెల్లడి



**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** వరంగల్ హంటర్ రోడ్డులోని శ్రీ చైతన్య ఐపిఎల్ పాఠశాలలో చదువుతున్న దాదాపు 50 మంది విద్యార్థులకు నాసా ప్రాజెక్ట్ పరిశోధన కిట్టు టీ షర్ట్స్ నాసా పెన్నులను పంపిణీ చేశారు. శ్రీ చైతన్య పాఠశాల ప్రిన్సిపల్ సురేష్ కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ రాజేందర్ హాజరై పాఠశాల విద్యార్థులకు నాసా కిట్టును బహుకరించారు. అనంతరం ప్రిన్సిపాల్ సురేష్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులలో దాగివున్న ఉన్న ప్రతిభను, సృజనాత్మకతను వెలికి తీసేందుకు నాసా పరిశోధనలు ఎంతో ముఖ్య అవసరమని సూచించారు. ముఖ్య అతిథి ప్రొఫెసర్ రాజేందర్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే అంతరిక్ష పరిశోధనలపై ఆసక్తి పెంచుకోవడం ద్వారా భవిష్యత్తులో సైంటిస్టులుగా స్పేస్ ఇంజనీర్లుగా రాణించగలరని తెలిపారు. అంతేగాక పలు అంశాలపై విద్యార్థులతో ఇష్టగోష్టి నిర్వహించారు. విద్యార్థులచే నాసా అంతరిక్ష పరిశోధనలు స్పేస్ కాలనీ స్పేస్ హోటల్ ఇతర గ్రహాలపై జీవజాలం గురించి పలు అంశాలను శాస్త్రీయంగా ప్రాజెక్టులుగా రూపొందించి అంతర్జాతీయ పరిశోధన సంస్థ నాసా ఎన్ఎస్ఎస్ కు ఈనెల డిసెంబర్ లో పంపించనున్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సురేష్ కుమార్ అకాడమిక్ డీన్ రంజిత్ కుమార్,నాసా ఇన్చార్జి టీచర్లు అనిల్ కుమార్ అశోక్ కుమార్, వెంకటేశ్వర్లు,మనస్విత, సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# మోషన్ టాలెంట్ టెస్ట్ టాపర్లకు అవార్డ్స్ అందజేత

### టాప్ 10 మంది విద్యార్థులకు ఉచిత విద్యకు అవకాశం



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** నవంబర్ 23న మోషన్ ఐఐటీ, నీట్ కాలేజీ హన్మకొండ బ్రాంచ్ లో నిర్వహించిన టాలెంట్ టెస్ట్‌లో టాప్ 10 ర్యాంక్ లు సాధించిన విద్యార్థులకు శుక్రవారం మోషన్ కాలేజీ హన్మకొండ బ్రాంచ్ లో షీల్డ్స్, మెమంటో తో పాటు ఫ్రీ అడ్మిషన్స్ కోసం అగ్రిమెంట్ బాండ్ లు మోషన్ కాలేజీ చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ అందివ్వడం జరిగింది. ఈ సందర్భంగా టాప్ 10 ర్యాంక్ లు సాధించిన విద్యార్థులకు, తల్లిదండ్రులకు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ అభినందనలు తెలియజేశారు. ఐఐటీ, నీట్ కోచింగ్ కు దేశంలోనే అగ్రగామి విద్య సంస్థ ఐన మోషన్ ఐఐటీ నీట్ ఇన్స్టిట్యూట్ హన్మకొండ లో బ్రాంచ్ స్థాపించిన మొదటి బ్యాచ్ లోనే అనేక మంది ఐఐటీ, మెడికల్ సీట్లు సాధించి వరంగల్ నగరంలోనే అత్యుత్తమ కాలేజిగా గుర్తింపు పొందింది అని అన్నారు. ఇక్కడ బ్రాంచ్ లో ఐఐటీ, నీట్ కోచింగ్ లో నిష్ణాతులైన సీనియర్ కోటా అధ్యాపకులు, కోటా మెటీరియల్ అందివ్వడం జరుగుతుంది అని అన్నారు. మోషన్ టాలెంట్ టెస్ట్ లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఫీజులో 40 శాతం రాయతీ ఇవ్వడం జరుగుతుంది అని అన్నారు. ఈ అవకాశాన్ని ఈ సం. 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అడ్మిషన్స్ మరియు మిగితా వివరాల కోసం 9703000850 /851/852 నెంబర్ లకు గాని, మోషన్ కాలేజీ నయీమ్ నగర్ హన్మకొండ బ్రాంచ్ నందు సంప్రదించగలరు. ఈ కార్యక్రమంలో మోషన్ కాలేజీ ప్రిన్సిపాల్ ముత్యాల సురేష్, కోటా అధ్యాపకులు అనూప్ కుమార్, సురేందర్ సాహి, మిథున్, పాఠక్, కాలేజీ సిబ్బంది రాజు, లక్ష్మణ్, మౌనిక, ఉమ తదితరులు పాల్గొన్నారు.



## ఐనవోలు మండలంలో ఖాళీ అవుతున్న బిఆర్ఎస్, బిజెపి

### బిఆర్ఎస్, బిజెపి పార్టీల నుంచి కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే నాగరాజు

### గ్రామాభివృద్ధికి కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపు

**ప్రజాపక్షం/ఐనవోలు :** హన్మకొండ జిల్లా ఐనవోలు మండలం పరిధిలోని ఉడుతగూడెం గ్రామానికి చెందిన బిఆర్ఎస్, బిజెపి పార్టీల నాయకులు జన్నపురెడ్డి దేవిక నరోత్తం రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, రాజిరెడ్డిలతో పాటు కార్యకర్తలు సుమారు 50 మంది నేడు వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కే.ఆర్. నాగరాజు వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి ఘనంగా పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం పార్టీలో చేరిన వారు ఎమ్మెల్యే నాగరాజు వారికి పూల మొక్కను అందజేసి శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ రేపు జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పాత, కొత్త అనే విభేదాలు లేకుండా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని, గ్రామ అభివృద్ధికి బలమైన నాయకత్వం అందించాలని ప్రజలను కోరారు.గ్రామాభివృద్ధి కోసం తమవంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే గారు, కాంగ్రెస్ పాలనలో సంక్షేమం – అభివృద్ధి సమర్థవంతంగా అమలు అవుతున్నాయి అని ప్రజలకు వివరించారు. గ్రామ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములవ్వాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు రాజిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు సమ్మెట మహేష్ గౌడ్, జిల్లా జేబీఎన్ చైర్మన్ జన్నపురెడ్డి రుగ్వేద్ రెడ్డి, మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు గ్యాదరి భాస్కర్ మండల నాయకులు రాకేష్ రెడ్డి, మార్నేని వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచులు బరిగెల ఆరోగ్యం, వెంకటయ్య గ్రామ యూత్ అధ్యక్షుడు రాము, కుమార్, లక్ష్మయ్య, కిరణ్, సంపత్ తో పాటు మండల, గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాపు సంఘం భవన నిర్మాణానికి శ్రీకారం

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** జిల్లా మున్నూరు కాపు సంఘం నూతన భవన నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.7కోట్ల రూపాయల నిధులుతో పనులకు శ్రీకారం చుట్టింది. వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు, కాపు పెద్దలు కటకం పెంటయ్య, రాష్ట్ర కాపు నాయకులు ఇ.వి. శ్రీనివాస్ రావు, సూపర్వైజర్ లక్ష్మణ్ తో కలిసి నిర్మాణ పనులను పరిశీలించి, భవన నిర్మాణ పురోగతిపై సమగ్రంగా చర్చించారు.ఈ కార్యక్రమంలో మాడిశెట్టి రాజకుమార్, అనిల్ తదితరులు కూడా పాల్గొన్నారు.



# కోడ్ అమల్లో ఉన్నా....''బెల్ట్ తీయని ఎక్సైజ్ ''

### ఎన్నికల వేళ ఏరులై పారుతున్న మద్యం...!

### ఓటర్ల మచ్చికకు ''మందే'' సరైన మందు....



**ప్రజాపక్షం/రామాయంపేట:**ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నా ఎక్కడ చూసిన మద్యం ఏరులై పారుతూనే ఉంది. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలకు(సర్పంచు, వార్డు సభ్యులు) నోటిఫికేషన్ వెలువడిన వెంటనే కోడ్ అమల్లోకి వచ్చింది. ఎన్నికల సందడి మొదలైంది అంటే చాలు...కేవలం ఓట్ల పండుగే కాదు గ్రామాల్లో మద్యం పండుగ కూడా మొదలైనట్లే. ఎన్నికల సంఘం ఎన్ని నిబంధనలు పెట్టినా మద్యం పంపిణికి అడ్డుకట్ట వేయడంతో ఎక్సైజ్ అధికారులు విఫలమవుతున్నారనే ఆరోపనలు ఉన్నాయి. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నప్పుడు లైసెన్స్ దుఖాణాల్లో కూడా అమ్మకాలకు పరిమితి ఉంటుంది. కానీ గ్రామాల్లో పరిస్థితి ఇందుకు బిన్నంగా ఉంది. రామాయంపేట మండలంలోని కొన్ని గ్రామాల్లో వైన్స్‌లతో పోటీగా మద్యం అమ్మకాలు జరుగుతున్నాయి. పోటీలో ఉన్న అభ్యర్థులు బెల్ట్ షాపు నిర్వాహకులతో ముందుగానే ఒప్పందం చేసుకొని కావాల్సిన మందు నిల్వ చేసుకుంటున్నారు. ఓటర్లను మచ్చిక చేసుకోవడానికి ''మందే' సరైన 'మందు' గా బావిస్తున్న అభ్యర్థులు ముందుగానే తమవైపుకు తిప్పుకుంటున్నారు. ఎన్నికల సందర్భంగా తాత్కాలికంగా మూసివేయాల్సిన బెల్ట్ దుఖాణాలు రెట్టింపు జోరుతో నడుస్తున్నాయి. ఇదంతా బహిరంగంగా నడుస్తున్నా వీటిని నియంత్రించాల్సిన ఎక్సైజ్ అధికారులు చూసి చూడనట్లు పోతున్నారనే విమర్శలు ఉన్నాయి. ఎన్నికల సమయంలో మద్యం పంపిణీని అరికట్టాల్సిన బాద్యత ఎక్సైజ్ అధికారులతో పాటు పోలీసులపై కూడా ఉంది.

*** పైకి పకడ్బంది...కింద పట్టు సడలింపు...**

అక్రమంగా మద్యం నిల్వ చేసినా, ఎన్నికల్లో మద్యంతో ఓటర్లను ప్రలోబాలకు గురిచేసినా కఠిన చర్యలు తీసుకుంటామని పైకి మాత్రం పకడ్బంది హెచ్చరికలు చేస్తున్నా కింది స్థాయికి వచ్చే సరికి పట్టు సడలించి నామమాత్రం తనిఖీలతో చేతులు దులుపుకుంటున్నారనే ఆరోపనలు అధికారులపై ఉన్నాయి. మద్యం నిల్వ కేంద్రాలు, పంపిణీ అవుతున్న కీలక ప్రాంతాలపై అధికారులు దృష్టి సారించడంలేదని ఆరోపణ. స్థానిక ఎన్నికలు కావడంతో అభ్యర్థులు తమ పలుకుబడిని ఉపయోగించి అధికారులపై ఒత్తిడి తెస్తుండడంతో చర్యలు తీసుకోలేకపోతున్నారని తెలుస్తుంది. ఎన్నికల సంఘం కఠిన చర్యలు తీసుకొని ఇలాంటి అక్రమాలకు అడ్డుకట్ట వేయగలిగితేనే స్థానిక సంస్థల ఎన్నికలు నిజమైన ప్రజాస్వామ్య స్పూర్తితో జరుగుతాయని చెప్పవచ్చు.

*** అక్రమంగా మద్యం అమ్మితే చర్యలు తప్పవు.. ఎక్సైజ్ సిఐ నరేందర్**

అక్రమంగా మద్యం అమ్మకాలు జరిపినా, నిల్వ చేసిన కఠిన చర్యలు తీసుకుంటామని రామాయంపేట ఎక్సైజ్ సిఐ నరేందర్ అన్నారు. ఎన్నికల సమయంలో బెల్ట్ దుఖాణాల్లో జోరుగా మద్యం అమ్మకాలు జరుగుతున్నాయని ప్రజాపక్షం విలేకరి ఎక్సైజ్ సిఐని వివరణ కోరగా పై విదంగా స్పందించారు. ప్రతినిత్యం పెట్రోలింగ్ చేస్తున్నామని, అక్రమ మద్యం అమ్మకాలు జరిగినట్లు మాదృష్టికి వస్తే దాడులు చేసి ఎన్నికల నిబందనల ప్రకారం కేసులు నమోదు చేస్తామన్నారు.

## అయ్యప్ప స్వామి ఆలయానికి ఐదు లక్షల విరాళం

ప్రజాపక్షం/నిజాంపేట్:నిజాంపేట మండల కేంద్రంలో అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణానికి శుక్రవారం మేడ్చల్ పట్టణానికి చెందిన గడ్డం లక్ష్మి శ్రీరామ్ గౌడ్ దంపతులు ఆలయ నిర్మాణం కోసం 5 లక్షల రూపాయల విరాళాలని ప్రకటించారు. ఈ సందర్భంగా గురుస్వామి రంజిత్ గౌడ్ మాట్లాడుతూ.. నిజాంపేటలో అయ్యప్ప సేవాసమితి ఆధ్వర్యంలో దాతల సహకారంతో అయ్యప్ప ఆలయ నిర్మాణం కోసం స్థలం కేటాయించామని ఆ హరిహర పుత్రుని ఆలయం నిర్మాణం కోసం ఎవరైనా దాతలు ముందుకు వచ్చినట్లయితే ఆలయ నిర్మాణంలో తమ వంతు కృషి చేసిన వారు అవుతారని అలాగే ఆలయ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ వారి పూర్తి సహాయ సహకారాలు అందించాలన్నారు. ఆలయ నిర్మాణానికి 5 లక్షల విరాళాన్ని ప్రకటించడం అయ్యప్ప స్వాములకు అన్నదాన భిక్ష ఏర్పాటు చేసిన గడ్డం లక్ష్మీ శ్రీరామ్ గౌడ్ కుటుంబ సభ్యులకు అయ్యప్ప ఆశీస్సులు అనుగ్రహం ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు యాద గౌడ్, బాలకృష్ణ, నవీన్ రెడ్డి, నాయిని వెంకటేశం, రామచంద్రం, బాల్రెడ్డి, నవీన్ గౌడ్, ప్రణయ్ గౌడ్, శ్రీకాంత్,ధనంజయ, శ్రీకర్, గేమ్ సింగ్, కృష్ణ, సతీష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఏడుపాయల వనదుర్గని దర్శించుకున్న భారతి లక్పతి నాయక్

**ప్రజాపక్షం/పాపన్నపేట:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల దుర్గ భవాని అమ్మవారి సాధారణ పరిశీలకులు భారతి లక్పతి నాయక్ దర్శించుకున్నారు. శుక్రవారం ఏడుపాయల క్షేత్రానికి చేరుకోగానే వేద పండితులు పూర్ణ కుంభం తో స్వాగతం పలికారు. ఏడుపాయల గర్భ గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం పండితులు ఆలయ మర్యాదలు చేసి తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఆర్డీవో రమాదేవి, ఆలయ కార్య నిర్వాహకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ డెలివరీలో మిల్లర్లు అలసత్వం వీడాలి

### మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ నగేష్




**ప్రజాపక్షం/మెదక్:** కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) డెలివరి ప్రక్రియలో మిల్లర్లు అలసత్వం వీడాలని అదనపు కలెక్టర్ నగేష్ సూచించారు. శుక్రవారం కలెక్టరేట్ ప్రజావాణి హాల్లో జిల్లా పౌర సరఫరాల అధికారి నిత్యానంద్, డిఎం సివిల్ సప్లై జగదీష్, రైస్‌మిల్లర్లతో అదనపు కలెక్టర్ నగేష్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ముందుగా మిల్లులవారీగా కేటాయించిన ధాన్యం ఇప్పటివరకు అప్పగించిన బియ్యం వివరాలను తెలుసుకున్నారు. డెలివరి ప్రక్రియను అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని సూచించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ, రబి (యాసంగి) 202425 కొరకు సమర్పించవలసిన సీఎంఆర్ బ్యాలెన్స్ బకాయిల విషయంలో, మెదక్ జిల్లా అధికారుల సమక్షంలో సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకోబడ్డాయన్నారు. బకాయిలు ఉన్న మిల్లర్లు తమకు కేటాయించిన రోజు వారీ టార్గెట్లను తప్పనిసరిగా నిర్దిష్టంగా పూర్తి చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినారు. రోజు వారీ లక్ష్యాలను పూర్తి చేయనట్లయితే సంబంధిత మిల్లర్లు డిఫాల్ట్ పరిగణించబడే ఆస్కారం ఉందని, అలాగే వారికి కేటాయించిన ధాన్యాన్ని ఇతర మిల్లులకు బదిలీ చేసే అవకాశం లేకపోలేదని అదనంగా, సీఎంఆర్ స్వీకరణకు చివరి తేదీ 28.02.2026 మాత్రమే అని, ఈ గడువు అనంతరం ఏ విధమైన సీఎంఆర్ స్వీకరణ చేపట్టబడదని అధికారులచే స్పష్టంగా తెలియజేయబడినది. సంబంధిత మిల్లర్లు గడువు ముగిసేలోపు తమ రోజు వారీ టార్గెట్లను యథావిధిగా పూర్తి చేసి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని నగేష్ సూచించారు.

## మండలాల్లో నామినేషన్ స్వీకరణ కేంద్రాల తనిఖీ



**ప్రజాపక్షం/కొల్చారం:**శుక్రవారము కొల్చారం మండల కేంద్రంలో ఉన్న ఎంపీడీవో కార్యాలయంలో ఏన్నికల నామినేషన్ ల ప్రక్రియ ను పరిశీలించారు. ఎన్నికలను పురస్కరించుకుని గ్రామ పంచాయతీలో నిర్వహిస్తున్న నామినేషన్ల స్వికరణ కేంద్రాలను పరిశీలించారు. సర్పంచ్, వార్డు స్థానాల ఎన్నిక కోసం జారీ చేసిన నోటిఫికేషన్ వివరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ఎన్నికల ప్రక్రియను సజావుగా నిర్వహించాలని సూచించారు. నామినేషన్ సెంటర్ వద్ద హెల్ప్ డెస్క్ ను పరిశీలించారు. అవసరమైన వారికి హెల్ప్ డెస్క్ ద్వార సహాయ సహకారాలు అందించాలని సూచించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం నియమ, నిబంధనలకు అనుగుణంగా విధులు నిర్వహించాలని, విధుల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి తప్పకుండా అమలయ్యేలా చూడాలని, నిర్ణీత గడువు లోపల నామినేషన్ లు స్వీకరించేందుకు టోకెన్లు జారీ చేయాలని అధికారులకు సూచించారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు ఖర్చుల వివరాలపై పూర్తి అవగాహన కలిపించాలన్నారు. వ్యయ పరిమితిని పక్కాగా లెక్కించేలా తగిన ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు కొత్త బ్యాంకు అకౌంట్ ద్వారానే ఎన్నికల లావాదేవీలు నిర్వహించాల్సి ఉంటుందని సూచించారు. ఆమె వెంట సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.

## జిల్లాస్థాయి సైన్స్ ఫయిర్‌లో పాపన్నపేటకు బహుమతులు

**ప్రజాపక్షం/పాపన్నపేట:** జిల్లా కేంద్రమైన మెదక్ లో నిర్వహించిన జిల్లా సైన్స్ ఫయిర్ లో మండల కేంద్రమైన పాపన్నపేట ఉన్నత పాఠశాలరెండు బహుమతులు దక్కించుకుంది. పాపన్నపేట ఉన్నత పాఠశాల నుండి నాలుగు ఎగ్జిబిట్లు ప్రదర్శించగా రెండు బహుమతులను గెలుచుకున్నాయి. సృజనాత్మక గణిత నమూనా జూనియర్ విభాగంలో వై అభిలాష్ జిల్లాస్థాయిలో రెండవ బహుమతి దక్కించుకోగా గైడ్ టీచరుగా ఎస్ రవికాంత్ వ్యవహరించారు, హెల్త్ అండ్ హైజిన్ సీనియర్ విభాగంలో జిల్లాస్థాయిలో ఎం దీక్షిత రెండవ బహుమతి దక్కించుకోగా గైడ్ టీచరుగా ఇందిరా వ్యవహరించారు. జిల్లాస్థాయిలో రెండు బహుమతులు దక్కించుకోవడం పట్ల ప్రధానోపాధ్యాయులు మహేశ్వర్ ను ఉపాధ్యాయ బృందం గ్రామ ప్రజలు అభినందించారు.

## అక్రమ మద్యం పట్టివేత

**ప్రజాపక్షం/కంది:**కంది మండలం పరిధి ఇంద్రకరణ్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ పి విజయ్‌కుమార్ నమ్మదగిన సమాచారం మేరకు తన సిబ్బంది తో ఇంద్రకరణ గ్రామములో ప్రత్యేక దాడి నిర్వహించాగా భవాని కిరాణం అండ్ జనరల్ స్టోర్‌లో అక్రమంగా మద్యం అమ్ముతున్న బేగరీ శ్యామ్ రావు దుకాణంలో రైడ్ చేయగా 23 లీటర్స్ అక్రమమ మద్యం దొరికింది. ఆ మెత్తం మద్యాన్ని స్వాదీనం చేసుకొని కేసు నమోదు చసి దర్యాప్తు చేస్టున్నట్లు ఎస్ఐ తెలిపారు. ఈసందర్బంగా ఎస్ ఐ మాట్లాడుతూ ఎలెక్షన్ కోడ్ అమలులో ఉన్నందున ఏలాంటి కార్యకలాపాలు నిర్వహించిన చట్ట వ్యతిరేక పనులు చేసిన అక్రమంగా మద్యం అమ్మిన కఠిన చర్యలు తీసుకుంటూ చట్టం ,శాంతి భద్రత పరిరక్షణ కోసం నిరంతరం చర్యలు కొనసాగిస్తామని హెచ్చరించారు.

## ఘనపూర్‌లో ఘనంగా అయ్యప్ప స్వామి 9వ పడి పూజ

**ప్రజాఫక్షం/పటాన్‌చెరు:**పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలోని ఘనపూర్ లో ఘనంగా అయ్యప్ప స్వామి 9వ పడిపూజ కృష్ణా కాంత్ గౌడ్ ఘనంగా అయ్యప్ప స్వామి 9వ పడి పూజ నిర్వహించారు. పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జీ ఆదర్శ్ రెడ్డి భక్తులతో కలిసి పూజల్లో పాల్గొన్నారు. అయ్యప్ప స్వామి వారి ప్రత్యేక పూజలు ,అభిషేకం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడి ఆద్యాత్మిక విశ్వాసాన్ని ఈప్రాంతంలో శాంతి, సామరస్యం, సౌభ్రాతృత్వాలు మరింత విస్తరించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పటాన్‌చెరు కార్పోరేటర్ మెట్టు కుమార్ యాదవ్ ,మాజీ ఎంపిటీసి చంద్రశేఖర్ రెడ్డి ,బీఆర్ఎస్ యువత నాయకులు పృథ్వి రాజ్, మాణిక్, యాదవ్, సాయి చందర్ రెడ్డి , సీనియర్ బిఆర్ఎస్ నాయకులు కుమార్ గౌడ్, నర్రా బిక్షపతి ,దేవరాజు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో అక్షరాభ్యాసం



**ప్రజాపక్షం/నిజాంపేట్:**నిజాంపేట మండలం పరిధిలోని రాంపూర్ గ్రామంలో అంగన్వాడి కేందర్ంలో శుక్రవారం అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు. నిజాంపేట మండలం రాంపూర్ గ్రామంలో గల అంగన్వాడి కేంద్రంలో టీచర్ భాగ్యమ్మ ఆధ్వర్యంలో పిల్లలకు అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, అంగన్వాడి కేంద్రల ద్వారా ప్రభుత్వం గర్భిణిలకు, పసి పిల్లలకు పౌష్టికాహారాన్ని అందిస్తుందన్నారు. గర్భిణీ స్త్రీలు ఈ పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## గీతంలో అంతర్జాతీయ సదస్సు

**ప్రజాఫక్షం/పటాన్‌చెరు:** భారత దేశంలోని ప్రయోగశాల జంతు శాస్త్ర వేత్తల సంఘం ఎల్ ఎఎస్ఏ సహకారంతో గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీలో జంతు అధ్యయనాల నుంచి ఔషద ఆవిష్కరణ అనువాద పరిశోదన పేరట అంతర్జాతీయ సదస్సును ఈ నెల 1920 తేదిలలో నిర్వహించనున్నారు. ఈ 13వ అంతర్జాతీయ ప్రిక్లినకల్ సదస్సుకు ముందు రోజు డిసెంబర్ 18న ఒక కార్యశాలనుకూడా ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వాహక కార్యదర్శులు డాక్టర్ జి. సుహాసీన్ ,డాక్టర్ ఎం.జే మహేష్ కుమార్ శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు. ఈ కార్యశాలలో ప్రిక్లినికల్ పరిశోధన నాణ్యతను పెంపొందించడానికి శాస్త్రీయ అధ్యయనాలలో ప్రయోగశాల జంతువుల నైతిక మానవీయ భాధ్యతాయుతమైన వినియోగాన్ని ప్రోత్సహించడానికి రూపొందించిన ప్రత్యేక కార్యక్రమాలు ఉంటాయన్నారు. ఎల్‌ఏఎస్‌వి సభ్యులు ప్రముఖ శాస్త్రవేత్తలు విద్యావేత్తలు,పరిశ్రమ నిపుణులు ప్రీక్లినికల్ అనువాద పరిశోదనలో నిమగ్నమైన పరిశోధకులకు శక్తివంతమైన వేదికను అందించడం ఈ సదస్సు లక్ష్యమని తెలిపారు. ఈ రెండు రోజుల సదస్సు విద్యా సంస్థలు,పరిశోదనసంస్థలు నియంత్రణ సఈ సందర్బంగా ప్రముఖ నిపుణులు పరిశోదనా పండితులు ,పరిశ్రమ నాయకులు అందించే కీలక ఉపన్యాసాలు సాంకేతిక ప్రదర్శనలు ,ముఖాముఖి చర్చలు పోస్టర్ల ప్రదర్శన ఉంటాయని తెలిపారు. ముందుగా నిర్వహించే కార్యశాల ప్రధాన సమావేశం రెండింటిలో పాల్గొనడానికి తమ పేర్లు నమోదు చేసుకునే ప్రతినిధులకు ఒకే రిజిస్ట్రేషన్ కీట్ లభిస్తుందన్నారు.



## స్వతంత్ర అభ్యర్థిగా సిపిఐ మండల కార్యదర్శి జీడి ఎల్లయ్య

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** మండలంలోని కడవెండి గ్రామానికి చెందిన సీపీఐ మండల కార్యదర్శి జీడి ఎల్లయ్య స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థిగా మిత్రపక్షాల మద్దతుతో పెది కృష్ణ మూర్తిగౌడ్ ఆధ్వర్యంలో జీడి ఎల్లయ్య సీతా రాంపురం గ్రామ పంచాయితి కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు.



## పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా పుష్పలీల

**ప్రజాపక్షం/పాలకుర్తి :** పాలకుర్తి గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా పుష్పలీల నాగయ్య సర్పంచ్‌గా నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ ప్రజలు తమకు సహకరించి సర్పంచ్ అభ్యర్థిగా గెలిపిస్తే అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడతానని ఆమె తెలిపారు.

## హైస్పీడ్‌తో వెళ్తున్న లారీ పట్టివేత

**ప్రజాపక్షం/మహాదేవపూర్ :** హై స్పీడ్‌తో వెళ్తున్న లారీని శుక్రవారం పోలీసులు పట్టుకున్నట్లు ఎస్సై పవన్ కుమార్ తెలిపారు.కరీంనగర్ జిల్ల చిగురుమామిడి మండలం ఉల్లంపల్లి గ్రామానిచి చెందిన లారీ డ్రైవర్‌తను నడుపుతున్న లారీని అతి వేగాంగా వెళ్తున్న క్రమంలో మండలకేంద్రంలో పోలీసులు పట్టుకున్నట్లు తెలిపారు.మద్యం త్రాగి అతి వేగంగా లారీ నడిపినందుకు లారీ డ్రైవర్ నాంపల్లి చిరంజీవిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## తాటిచెట్టు పైనుండి పడి గీత కార్మికుడు మృతి



**ప్రజాపక్షం/పాలకుర్తి :** రోజువారీగా కల్లు గీసేందుకు గీత కార్మికుడు కమ్మగాని సోమన్న (35) గురువారం రాత్రి తాటిచెట్టుపై నుండి పడి మృతిచెందిన సంఘటన చోటు చేసుకుంది. ఎస్ఐ డి పవన్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం పాలకుర్తికి చెందిన కమ్మగాని సోమన్న కల్లు గీసేందుకు గురువారం సాయంత్రం వెళ్లి తాటిచెట్టు ఎక్కి కల్లు గీస్తుండగా ప్రమాదవశాత్తు జారి కిందపడి మృతిచెందాడన్నారు. సోమన్న మృతిచెందిన విషయం కుటుంబ సభ్యులకు తెలియకపోవడంతో తోటి కార్మికులను అడిగినా జాడ కనబడలేదన్నారు. శుక్రవారం వ్యవసాయ పనులకు వెళ్లిన రైతులకు తాటి చెట్టు కింద పడి ఉన్న సోమన్నమృతదేహాన్ని చూసి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి ధర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతునికి భార్య, కూతురు, కుమారుదున్నారు.

### ధూల్మిట్ట మండల కేంద్రంలో...

# కలెక్టర్ 'ఎన్నికల క్లస్టర్' పరిశీలన



**ప్రజాపక్షం/మద్దూరు/ధూల్మిట్ట :** ధూల్మిట్ట మండల కేంద్రంలోని గ్రామ పంచాయితీ అవరణలోని ఏర్పాటు చేసిన ఎన్నికల క్లస్టర్‌ను సిద్ధిపేట జిల్లా కలెక్టర్ హైమావతి శుక్రవారం పరిశీలించారు. నామినేషన్లకు అభ్యర్థులు ఎలాంటి ఇబందులకు గురికాకుండా శాంతియుత వాతావరణంలో వేసే విధంగా చూడాలని పోలీస్ సిబ్బందికి సూచించారు.

అదేవిధంగా క్లస్టర్ కేంద్రాల వద్ద ప్రజలు గుంపులుగా ఉండకుండా, పూర్తి స్థాయిలో శాంతిభద్రతలపై చర్యలు తీసుకోవాలని పోలీస్ సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. నామినేషన్లు వేసే అభ్యర్థులు ఎక్కువ మొత్తంలో ఉండడంతో వారికి క్రమసంఖ్యతో కూడిన చిట్టిలను అందించాలని గ్రామ పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. నామినేషన్ల పర్వంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంత వాతవరణంలో నామినేషన్లు జరిగేల చూడాలని ధూల్మిట్ట ఎంపిడివో వీరరాజు, ఎంపివో జాదవ్ మాధవ్ లకు కలెక్టర్ హైమావతి సూచించారు. అనంతరం, బైరాన్‌పల్లి, కొండాపూర్ క్లస్టర్లతో పాటుగా, మద్దూరు మండలంలోని ఎన్నికల నామినేషన్ వేసే క్లస్టర్లను కలెక్టర్ హైమావతి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ధూల్మిట్ట క్లస్టర్ పరిశీలనలో కార్యదర్శులు సిద్దేశ్వర్, గడ్డం రాజు, శ్రీనివాస్, జూనియర్ అసిస్టెంట్ వంశీ వర్ధన్, వివి టీం కల్పన ఉన్నారు.

# ఎలక్షన్ కోడ్ ఉల్లంఘించిన వారిపై కేసు నమోదు

* 2ఆటోలు, 9మోటర్ సైకిళ్లును సీజ్ చేసిన త్రీ టౌన్ పోలీసులు...
* ఎన్నికల కోడ్ ఉల్లంఘింస్తే కఠిన చర్యలు...త్రీటౌన్ ఇన్స్‌పెక్టర్ విద్యాసాగర్



**ప్రజాపక్షం/సిద్ధిపేట అర్బన్ :** సిద్ధిపేట అర్బన్ మండలంలోని పాండవపురంలో మోడల్ ఆఫ్ కండక్ట్‌ను ఉల్లంఘించి పెద్దమ్మ గుడిలో సమావేశంను నిర్వహించిన 35మందిపై ఎఫ్ఎస్‌టి ఇన్‌చార్జ్ వంశీకృష్ణ ఫిర్యాదు మేరకు సిద్ధిపేట త్రీటౌన్ ఇన్స్‌పెక్టర్ విద్యాసాగర్ కేసు నమోదు చేశారు. త్రీటౌన్ ఇన్స్‌పెక్టర్ విద్యాసాగర్ తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం ఎఫ్ఎస్‌టి అధికారులకు పాండవపురంలోని పెద్దమ్మ గుడిలో గ్రామస్తులు గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నిక కోసం మాట్లాడుతున్నారనే సమాచారంతో ఎఫ్ఎస్‌టి ఇంచార్జ్ వంశీకృష్ణ తన సిబ్బందితో వెళ్లగా,అక్కడ గ్రామానికి చెందిన పెద్ద మనుషులు కూర్చోని,సర్పంచ్‌గా పోటీ చేస్తున్న అందె శంకర్,బైరి శంకర్,అందె ఆంజనేయులుతో కొంత మంది కలరని,వారిని విచారించగా 2911 2025 నాడు ఇదే స్థలంలో గ్రామ సర్పంచ్‌ను ఎన్నుకోవడానికి వేలంపాట వేద్దామని నిర్ణయించగా అట్టి వేలం పాటలో అందె శంకర్,బైరి రాజు,అందె ఆంజనేయులు పాల్గోన్నారని,అట్టి వేలంలో గెలిచిన వ్యక్తి మాత్రమే సర్పంచ్‌గా నామినేషన్ వేసి ఏకగ్రీవంగా ఎన్నుకోబడుతాడని నిర్ణయించామని తెలిపారన్నారు. వేలంలో అందె శంకర్ 16లక్షల 30వేల రూపాయలకు వేలంపాటలో గెలుచి డిసంబర్ ఒకటి నాడు సర్పంచ్‌కు నామినేషన్ వేసినాడు. అదే రోజు కుల పెద్ద మనిషి బైరి కనకయ్యకు 1లక్ష, 4తేదీనాడు 10లక్షల చెక్‌ను క్యాషియర్ అందె ఆంజనేయులుకు ఇచ్చాడని తెలిపారు. వేలంలో పాల్గోని నామినేషన్ వేసిన బైరి రాజు కులానికి,దేవాలయ కమిటీకి వ్యతిరేకంగా నామినేషన్ వేశాడని,కులాన్ని దిక్కరించిన రాజును కుల బహిష్కరణ చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. పెద్ద మనుషులు,అందె శంకర్,బైరి రాజు,అందె ఆంజనేయులు,అందె కనకయ్యతో సహా 35మంది ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించారనే ఫిర్యాదుతో వారిపై కేసులు నమోదు చేసి,వారి నుండి 2ఆటోలు, 9మోటర్ సైకిళ్లను స్వాధీనపర్చుకున్నట్లు త్రీటౌన్ ఇన్స్‌పెక్టర్ విద్యాసాగర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిన వారిపై కఠ్వన చర్యలుంటాయన్నారు.

### గిరిజనుల పట్టా భూమిలో

# అక్రమ కట్టడాలను నిలుపుదల చేయాలి

మన్య సీమ పరిరక్షణ సమితి డోలు దెబ్బ మండల అధ్యక్షులు తాటి నాగరాజు



**ప్రజాపక్షం/మంగపేట :** ములుగు జిల్లా షెడ్యూల్ ఏరియా మంగపేట మండలంలోని పద్మూర్ రెవెన్యూ గ్రామం లో ముక్తి పాపయ్య తండ్రి ముక్తి పొట్టి రాములు పేర్లతో ఉండబడిన పట్టా భూమి సర్వే నంబర్ 95 లో 024 గుంటలు సర్వే నెం 96 లో 135 గుంటల భూమి ఉన్నది ఇట్టి భూమి గిరిజనేతరులైన కళ్లబోయిన కోమరయ్య కళ్లెబోయిన శ్రీను కబ్జా చేసి గిరిజనులకు తెలియకుండా గిరిజనుల చట్టాలు 1/59 1/70 పెసా చట్టాలకు విరుద్ధంగా మరొక్క గిరిజనే తరుడైన ఎండి హుస్సేన్ కు అమ్ముకున్నాడు ఇట్టి భూమిలో ఇంటి నిర్మాణం మొదలు పెట్టినప్పుడు నుంచి ఎండి హుస్సేన్ కు వారి వారసులు ముక్తి రాములు ముక్తి లక్ష్మి ఇది మా పట్టా భూమి అని చెప్పినప్పటికీ వినకుండా డబ్బు పలుకుబడితో రాజకీయ అండతో వాళ్లను బెదిరిస్తూ దౌర్జనంగా అక్రమంగా ఇంటి నిర్మాణం చేపట్టాగా ఏటురునాగరం స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ దగ్గర కేసు వేయగా షెడ్యూల్ ప్రాంతంలో గిరిజన చట్టాలకు విరుద్ధంగా 1/59 ప్రకారం భూబదలాయింపు 1/70 చట్టానికి విరుద్ధం ఇది చల్ల నేరవని ఎల్‌టిఆర్ జడ్జిమెంట్ నోటీస్ ఇవ్వడం జరిగింది. అయినా కానీ ఎల్‌టిఆర్ కేసు నెం ఎ/04/ఎల్ టి ఆర్/ఎంఎన్‌పిటి/2025 ట్రైబల్ కోర్టులో ఎండి హుస్సేన్ పై కేసు నమోదయింది. అయిన ఇల్లు నిర్మాణం జరుగుతుంటే ఇల్లు ముందుఇంటి నిర్మాణపు పనులు జరుపవద్దంటు ప్లెక్సీ ఏర్పాటు చేయడం అయినది.

## పోగొట్టుకున్న మొబైల్ అప్పగింత

**ప్రజాపక్షం/మహాదేవపూర్ :** పోగొట్టుకున్న మొబైల్ పోన్‌ను బాదితునికి కేవలం 5 నిమిషాల్లో అప్పగించి పోలీసులు శభాష్ అనిపించుకున్నారు.కాటారం గ్రామానికి చెందిన సోదరి అంకుల్ శుక్రవారం మహాదేవపూర్ బస్టాండ్‌లో తన ఫోన్ పడిపోయి గొరకకపోవడంతో వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేసాడు ఎస్సై పవన్ కుమార్ సిఈఐఆర్ పోర్టల్ ద్వారా గుర్తించి బాదితునికి అప్పగించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా బాదితుడు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపి వారి సేవలను కొనియాడాడు.




## నాగార్జున సాగర్‌ను సందర్శించిన కూనూరు విద్యార్థులు

**ప్రజాపక్షం/జఫర్‌గడ్ :** పిఎం శ్రీ స్కీమ్ కింద కూనూర్ పాఠశాలలో 6వ తరగతి నుండి 10వ తరగతి విద్యార్థులు విజ్ఞాన యాత్రలో భాగంగా నాగార్జున సాగర్‌తోపాటు ఇతర ప్రదేశాలను సందర్శించడం వారికి మంచి అనుభవం ఇస్తుందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పర్వాజ్ తెలిపారు. శుక్రవారం యాత్రలో భాగంగా విద్యార్థులు బుద్ధవనం, నాగార్జున సాగర్ డ్యామ్, ఇతర చారిత్రక ప్రదేశాలను సందర్శించడం జరిగింది. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎంతోపాటు ఉపాధ్యాయులు, 181మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధికి మరింత తోడ్పాటు అందిస్తాను : కళ్లెం రవి

**ప్రజాపక్షం/గోవిందరావుపేట :** గోవిందరావుపేట పసర గ్రామ పంచాయతీ ఎన్నికల్లో 11వ వార్డు స్థానిక అభ్యర్థి కళ్లెం రవి ఎన్నికల్లో బరిలో నిలిచారు వివరాల్లోకి వెళ్తె పస్రా గ్రామానికి చెందిన స్థానిక పంచాయతీ ఎన్నికల్లో భాగంగా గ్రామ11వ వార్డు అభ్యర్థిగా ఎన్నికల నామినేసన్ల కౌంటర్లో నామినేషన్ పత్రాలను ఎన్నాకల రిటర్నింగ్ అధికారికి సమర్పించడం జరిగింది ఈ సందర్భంగా అభ్యర్థి కళ్లెం రవి మాట్లాడుతూ గ్రామ పంచాయతీఓ నా కుటంబ నేపథ్యం నుండి బరిలోకి దిగిన నేను గ్రామాభివృద్ధికి తోడ్పడుతామని గ్రామంలో అన్ని సామాజిక వర్గాలను సమన్వయంతో కలుపుకొని గ్రామాభివృద్ధికి శాయశక్తుల కృషి చేస్తామని గ్రామ ప్రజలు ఈ సారి తమకు ఒక అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు గ్రామ ప్రజలు స్వచ్చందంగా ముందుకు వచ్చి తనకు ఓటు వేసి గెలిపించాలని కోరారు ఈ సందర్భంగా నామినేషన్ వేయడానికి గ్రామ ప్రజలందరూ తమకు ధైర్యాన్నిచ్చి తోడుగా వచ్చిన అందరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతూ నాకు ఓటు వేసి గెలిపించాలని మీడియా ద్వారా తెలిపారు.

## బిఆర్ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్ నాయకులు

**ప్రజాపక్షం/దేవరుప్పుల :** మండలంలోని చిప్పరాళ్ల బండ తండాలో గ్రామ పార్టీ అధ్యక్షుడు జరుపుల బాలు, మాజీ సర్పంచ్ భూక్య శ్రీను ఆధ్వర్యంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి, మాజీ మండల పార్టి అధ్యక్షులు బస్వ మల్లేష్ సమక్షంలో కాంగ్రెస్ నాయకులు భూక్య సతెమ్మనరసింహ, భూక్య కిషన్, భూక్య హరియా, భూక్య శ్రీను, భూక్య జగన్ బీఆర్ఎస్ పార్టీలో చేరగా వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి దుబ్బాక రత్నాకర్ రెడ్డి, జేరిపోతుల సాయిలు, జరుపుల సురేష్, జరుపుల దేవా, తుల్జా, ప్రదీప్, భాస్కర్, శంకర్, రవి, నందు, ధరావత్ రవి,మల్లు, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఇందూర్ కళాశాల అధ్యాపకుడికి డాక్టరేట్



**ప్రజాపక్షం/సిద్ధిపేట అర్బన్ :** సిద్ధిపేట పట్టణ కేంద్రంలోని ఇందూర్ ఇంజనీరింగ్ కళాశాలలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా పని చేస్తున్న ఠాకూర్ రితీష్ బంకట్ సింగ్ ఇంజనీరింగ్ సబ్జెక్ట్‌లో డాక్టరేట్‌ను పొందారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఇఎన్ ఎఫెక్టివ్ స్టాండర్డ్ ఎడిషన్ ఆఫ్ రిక్వైర్మెంట్ క్లాసిఫికేషన్...ఇంజనీరింగ్ ప్రొస్పెక్టివ్ అనే అంశంపై పరిశోధన చేసినట్లు ఆయన తెలిపారు. తన పరిశోధనను ఫరీధాబాద్‌లోని లింగాయాస్ విద్యాపీట్ యునివర్సిటీ వారు పరిశీలించి ఆమోదించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్బంగా ఠాకూర్ రితీష్‌ను కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ కె కృష్ణారావు,ప్రిన్సిపాల్ విపి రాజు,బెనర్జీ,బొడ్డు రఘులు అభినందించారు.